# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# యెహెజ్కేలు: దర్శనముల ప్రవక్త



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus; Alastair Paterson

ద  త్తత చేస  ుకు న్న  వారు: Ruth Klassen

అనువాద  ము చేసినవారు: Paul Prabhakar P.

స  మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

చాలాకాలము క్రితము బబులోను సేనలు  యూదాపై దాడిచేసి అనేకమంది ప్రజలను బబులోను దేశమునకు చెరగొనిపోయారు.



తమ దేశమునకు దూరముగా యూదులు కెబారు
నది దగ్గర నివసించారు. వారి మధ్యలో దేవుని
సేవకుడైన యెహెజ్కేలు ప్రవక్త ఉన్నాడు.



ఒక దినమున దేవుడు యెహెజ్కేలుకు దర్శనమును యిచ్చాడు. దర్శనములో యెహెజ్కేలుకు దేవుని మహిమ ప్రకాశవంతమైన వెలుగు మరియు ప్రజ్వలించుచున్న నాలుగు జీవులు కనిపించాయి. ప్రతిజీవికి నాలుగు ముఖములు నాలుగు రెక్కలు ఉన్నాయి.



వాటి తలల పైనున్న ఆ మండలముపైన నీలకాంతమయమైన సింహాసనము వంటిది ఒకటి కనబడింది. వర్షకాలమున కనబడు ఇంద్ర ధనుస్సుయొక్క తేజస్సువలె దాని చుట్టునున్న తేజస్సు కనబడింది. దాని చూచి యెహెజ్కేలు సాగిలపడ్డాడు.



దేవుడు యెహెజ్కేలుతో- నేను నిన్ను ఇశ్రాయేలీయుల వద్దకు పంపుచున్నాను. వారితో నామాటలను వారికి ప్రకటింపుము, ఎందుకనగా వారు



తిరుగుబాటు చేయు ప్రజలు.

యెహెజ్కేలు చూచుచుండగా గ్రంథమును
పట్టుకొనిన ఒక చెయ్యి కనబడి
యెహెజ్కేలుతో- ఈ
గ్రంథమును భుజించుము,
ఈ గ్రంథమును భక్షించి
ఇశ్రాయేలీయుల
వద్దకు
పోయి
వారికి
ప్రకటన చేయుము అని దేవుడు ఆజ్ఞాపించాడు.



ఇది చాలా వింతైన
ఆజ్ఞ, అయినప్పటికిని
యెహెజ్కేలు
విధేయత చూపించి
గ్రంథమును భక్షించి
వెళ్లాడు.



దేవుని ఆత్మ యెహెజ్కేలును కెబారు
నదికి మరియొక
వైపున చెరలో ఉన్న
యూదుల దగ్గరకు
తీసుకునిపోయింది.
ఏడు దినములు ఆ
స్థలమందు కూర్చుని
ఏమియు
మాట్లాడకయు
చెప్పకయు వారి
మధ్య ఉన్నాడు.



దేవుడు
యెహెజ్కేలును
కావలివానిగా
నియమించాడు.
ప్రజలు దేవునికి
అవిధేయత
చూపకుండ వారిని
హెచ్చరించడం
యెహెజ్కేలు
పని.






దేవుని మాటలు ప్రజలకు అర్ధమగునట్లు చేయుటకు యెహెజ్కేలు అనేక వింత పనులు చేశాడు. అతడు ఒక పెంకు తీసికొని యెరూషలేము పట్టణరూపమును దానిమీద వ్రాశాడు.




మరియు అది ముట్టడి వేయబడినట్లును
దానియెదుట బురుజులను కట్టినట్లును
దాని ప్రాకారములను...




---కూలగొట్టు యంత్రములున్నట్లును అతడు వ్రాశాడు. అతడు నేలమీద ఒంగి వ్రాయుచుండగా ప్రజలు అతని భుజముల మీదుగా చూసి ఉంటారేమో! దేవుని పట్టణము త్వరలో నాశనము కాబోతోందని అతడు పెంకు మీద వ్రాయుట ద్వారా చూపించాడు.

ఉత్తర రాజ్యములో ఇశ్రాయేలీయులు దేవునికి మూడు వందల తొంబై సంవత్సరాలు అవిధేయత చూపారు. దక్షిణ రాజ్యమైన యూదా నలభై సంవత్సరాలు అవిధేయత చూపింది.



అందుచేత ఇశ్రాయేలు రాజ్యము నాశనము చేయబడింది మరియు యూదాకూడా త్వరలోనే చెరలోనికి పోవుటకు సిద్ధముగా ఉంది.



దేవుడు యెహెజ్కేలుతో- ఇశ్రాయేలు యూదా ప్రజలు చేసిన పాపమును వారికి చూపించుటకు ఎడమ ప్రక్కకు తిరిగి 390 రోజులు, కుడి ప్రక్కకు తిరిగి 40 రోజులు పండుకొనమని చెప్పాడు.





బహుశా ప్రజలు యెహెజ్కేలు గురించి వేరేగా అర్ధము చేసుకొనిఉంటారు. దేవుడు చెప్పిన ప్రతిపనిని అతడు చేశాడు. ఒక దినమున దేవుడు యెహెజ్కేలుతో- నీవు తలను గడ్డమును క్షౌరము చేసికొని దానిలో మూడవ భాగమును కాల్చివేయమని చెప్పాడు.





బబులోను సైన్యము యూదాపై
దాడి చేసినప్పుడు పట్టణములో
మూడవవంతు ప్రజలు
వ్యాధిచేతను కరవు చేతను
చనిపోతారని చూపుటకు
దేవుడు యెహెజ్కేలు చేత
ఈలాగు చేయించాడు.



మరియొకసారి యెహెజ్కేలు తన వెండ్రుకలలో మూడవ భాగమును కత్తిరించాడు. శత్రువు ఖడ్గము చేత మూడవవంతు ప్రజలు నశిస్తారని చూపుటకు యెహెజ్కేలు ఇలా చేశాడు.



వాటిలో కొన్నింటిని గాలిచేత ఎగురగొట్టాడు. అయితే కొన్నింటిని మాత్రము చెంగున కట్టుకున్నాడు. అనగా కొంతమందిని దేవుడు వాగ్దాన దేశమునకు తిరిగి తీసికొనివస్తాడు.



వారు ఆశిస్తున్నట్లుగా పరిస్థితులు చక్కబడకుండ వారి పరిస్థితి భయంకరముగా ఉండబోతోందని యెహెజ్కేలు ధైర్యముగా ప్రకటించాడు. ప్రజలు యెహెజ్కేలుపై కోపించినప్పటికి అతడు దేవుని మాటలను చెప్పడం మనలేదు.



ఒక దినమున యూదా పెద్దలతో తాను
కూర్చునియుండగా యెహెజ్కేలుకు
ఒక దర్శనము వచ్చింది. ఆ
దర్శనములో దేవుడు
అతని తలవెండ్రుకలను
పట్టుకొని యెరూషలేము
దేవాలయమునకు
తీసుకొనిపోయాడు.



దేవాలయములో దేవుడు యెహెజ్కేలుకు ప్రాకెడి జంతువుల ఆకారములను హేయమైన మృగముల ఆకారములను దేవుని మందిరములో





ఎన్నడును ఉండకూడని విగ్రహములను చూపించాడు.

ఇశ్రాయేలీయుల పెద్దలు దేవునికి బదులుగా వాటిని పూజిస్తున్నారు. తన మహిమ దేవాలయములో లేనందున దానిని నాశనము చేయబోతున్నట్లు దేవుడు యెహెజ్కేలుకు సూచించాడు.



ఈ దర్శనము అయిపోయిన తరువాత యెహెజ్కేలు దానిని యూదులకు ప్రకటించాడు.





దేవుడు చెప్పినదంతయు నెరవేరినది. యెరూషలేము నాశనము చేయబడింది. అనేక మంది ప్రజలు నశించారు. బబులోను చెరలో ఉన్న యూదులు ఈ సంగతిని వినినప్పుడు దేవుడు వారిని శాశ్వతముగా విడనాడాడేమో అని అనుకొన్నారు.


కాని దేవుడు యెహెజ్కేలుకు
మరియొక సందేశాన్ని యిచ్చాడు.


దేవుడు ఎండిపోయి ఎముకలతో
నిండియున్న లోయలోనికి
యెహెజ్కేలును తీసుకువెళ్లాడు.

దేవుడు యెహెజ్కేలుతో- "నరపుత్రుడా, ఎండిపోయిన ఈ ఎముకలు బ్రదుకగలవా?" అని అడుగగా "అది నీకే తెలియును ప్రభువా" అని యెహెజ్కేలు సమాధానమిచ్చాడు. ఎండిపోయిన ఎముకలు బ్రదకవని మనందరికి తెలుసు.



అప్పుడు దేవుడు యెహెజ్కేలుతో "ప్రవచనమెత్తి
ఎండిపోయిన యీ ఎముకలతో ఇట్లనుము-
ఎండిపోయిన ఎముకలారా, దేవుని మాట
ఆలకించుడి..మీలో జీవాత్మనుంచగా మీరు
బ్రదుకుదురు" అని ప్రకటించమన్నాడు.



యెహెజ్కేలు ప్రవచించుచుండగా గడగడమను ధ్వని పుట్టింది. ఏమి జరిగినదని నీవనుకొనుచున్నావు?



ప్రవక్త చూచుచుండగా ఎముకలు ఒకదానితో ఒకటి కలుసుకొన్నాయి.



నరములును మాంసమును వాటిమీదికి వచ్చాయి.



వాటిపైన చర్మము కూడా వచ్చింది, అయితే వాటిలో (ఎముకలలో) జీవాత్మ ఎంత మాత్రమును లేకపోయింది.



అప్పుడు దేవుడు యెహెజ్కేలుతో– నరపుత్రుడా, జీవాత్మ వచ్చునట్లుగా ప్రవచించి ఇట్లనుము– దేవుడు సెలవిచ్చునదేమనగా– జీవాత్మా, నలుదిక్కులనుండివచ్చి హతులైన వీరు బ్రదుకునట్లు వారిమీద ఊపిరి విడువుము



అని అన్నాడు.

యెహెజ్కేలు ప్రవచింపగా జీవాత్మ వారిలోనికి వచ్చి సజీవులై లేచి లెక్కింప శక్యముకాని మహా సైన్యమై నిలిచారు. యెరూషలేము నాశనమైనప్పుడు బబులోను చెరలో ఉన్న యూదులు నిరీక్షణను కోల్పోయారని దేవునికి తెలుసు.



అందుచేత దేవుడు ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వారా ఈ సందేశమును వారికిచ్చాడు. దేవుడు యెహెజ్కేలుతో- నరపుత్రుడా, ఈ ఎముకలు ఇశ్రాయేలీయులందరిని సూచించుచున్నవి. మీరు బ్రదుకునట్లు నా ఆత్మను



దేవుని యొద్దనుండి ఎంత గొప్ప నిరీక్షణ! యూదులు తమ స్వదేశమునకు తిరిగివచ్చినప్పుడు యెహెజ్కేలు చెప్పిన మాటలు నెరవేరాయి.



దేవుడే వారిని తమ స్వదేశమునకు తెచ్చాడని వారికి తెలుసు. దేవుని మాటలు ఎన్నటికి నిష్ఫలము కావు.



# యెహెజ్కేలు: దర్శనముల ప్రవక్త

ఈ కథను మనము బైబిలులో

యెహెజ్కేలు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలోకమును, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయన నివసించును. నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము!

యెహాను 3:16